# మోడ్రన్ తెలంగాణ పుస్తకావిష్కరణ



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః ఓరియంట్ బ్లాక్ స్వాన్ పబ్లిషర్స్ నేతృత్వంలో ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బాంగ్యా భూక్యా రాసిన "మెడ్రన్ తెలంగాణ" పుస్తకాన్ని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ ఘంటా చక్రపాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర పాఠ్యాంశాలలో లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సి ఉందన్నారు. మంచైనా చెడైనా తెలుసుకోవాల్సిన అవసరం మనకందరికీ ఉందని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను ఎలా నిర్వచించాలో ఇప్పటికీ మనకు ఏకాభిప్రాయం లేకపోవడం దురదృష్టకరమని చెప్పారు. హైదరాబాద్ అభివృద్ధికి మూల పురుషుడైన సాలార్ జంగ్ లాంటి వారిని చరిత్ర మరవకూడదని పేర్కొన్నారు. ప్రొఫెసర్ అలోక్ పరాశర్ సేన్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో భాగమైన భిన్నత్వాన్ని తన రచనలో రచయిత ప్రతిబింబించారని ప్రశంసించారు. రచయిత భూక్యా మాట్లాడుతూ 18వశతాబ్దపు ఆసఫ్ జాహిల పాలన నుంచి 2014 జూన్‌లో తెలంగాణ ఏర్పడినంత వరకు జరిగిన ఈ ఘటనలను ఈ పుస్తకంలో పొందుపరిచామని చెప్పారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ తిరుమలిలు పాల్గొన్నారు.